**03**

# సంగ్రహణాత్మక మూల్యాంకనం - I (2017 – 18)
## ప్రథమ భాష – తెలుగు
## పేపరు – II

**C**

**తరగతి : 9|** **(గరిష్ఠ మార్కులు: 40)** **|సమయం : 2.45 ని||లు**

---

**సూచనలు :**

1. ప్రశ్నపత్రం **బుక్‌లెట్**గా ఇవ్వబడుతుంది.
2. **అన్ని** ప్రశ్నలు బహుళైచ్ఛికముగా ఉంటాయి.
3. **అన్ని** ప్రశ్నలకు జవాబులు **OMR** పత్రం నందు **బ్లూ/బ్లాక్** పెన్‌తో గుర్తించాలి.
4. ప్రశ్నకు సరైన సమాధానాన్ని గుర్తించిన తర్వాత **OMR** నందు ప్రశ్న సంఖ్య ఎదురుగా ఉన్నసరైన వృత్తాన్ని పెన్నుతో పూర్తిగా నింపాలి.

   **ఉదా :-** 1వ ప్రశ్నకు జవాబు 3 అయితే ఇలా పూర్తిగా నింపాలి.

   ① ② ● ④

5. వృత్తంలో ✓, × ఇటువంటి గుర్తులతో నింపినచో జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు.
6. ఒకే ప్రశ్నకు ఒకటి కంటె ఎక్కువ జవాబు నింపినా, దిద్దినా **OMR** పత్రం మూల్యాంకనం చేయబడదు.
7. నిర్ణీత కాల వ్యవధిలో జవాబులు పూర్తిచేసి **OMR** పత్రం ఇన్విజిలేటర్‌నకు ఇవ్వాలి.

---

క్రింది సంభాషణను చదవండి. మీ ఉపవాచకంలోని పాఠం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు సరియైన జవాబులను గుర్తించండి.

> "జ్యోతీ ! సావిత్రి కెందుకు చదువు నేర్పుతున్నావు ?"
> "ఎందుకు నేర్పకూడదు ?"
> "అసలు మన కులంవాళ్లమే చదువుకోకూడదు. అయినా నిన్ను చదివించాను. ఇప్పుడు నువ్వు నీ భార్యకు చదువు చెబుతున్నావు."
> "ఆమెకూడా మనిషేగా ! కాదంటే చెప్పు".

1. పై సంభాషణను బట్టి ఆ కాలంలో బాలికల పరిస్థితి ఎలా ఉండేది ?
   (1) పని చేసేవారు (2) బడికి వెళ్ళేవారు
   (3) బడికి వెళ్లేవారు కాదు (4) వంట చేసేవారు

2. సావిత్రీబాయి పూలే తన భర్త వద్ద చదువుకోవడం వలన ఏం ప్రయోజనం పొందింది ?
   (1) మొదటి కవయిత్రి అయింది. (2) మొదటి రచయిత్రి అయింది.
   (3) మొదటి కౌన్సిలర్ అయింది. (4) మొదటి పంతులమ్మ అయింది.

3. జ్యోతీరావ్ పూలే దేనిని స్థాపించాడు ?
   (1) బాలికల పాఠశాల (2) గ్రంథాలయం
   (3) కళాశాల (4) బాలుర పాఠశాల

క్రింది వార్తను చదవండి. మీ ఉపవాచక పాఠం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

సెప్టెంబరు 14 : ఈ రోజు అమరావతిలో బూర్గుల రామకృష్ణారావుగారి వర్ధంతి సభ జరిగింది న్యాయవాదిగా, సత్యాగ్రాహిగా, మంత్రిగా, ముఖ్యమంత్రిగా, గవర్నరుగా ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. ఆయన స్థిత ప్రజ్ఞతను వ్యక్తిత్వాన్ని, సౌజన్యాన్ని, బహుభాషా పాండిత్యాన్ని, ఉపకార శీలాన్ని గుర్తు చేసుకొన్నారు.

4. 'విపత్కర పరిస్థితులలో బూర్గులవారు చలించే వారు కాదు' అని తెలియజేసే పదం ఏది ?
   (1) ఉపకార శీలం (2) స్థిత ప్రజ్ఞత
   (3) వ్యక్తిత్వం (4) సౌజన్యం

5. రామకృష్ణారావు గారు బహు భాషావేత్త కదా ! అర్ధరాత్రి వరకు ఫైళ్లు చూసి, తర్వాత ఏం చేసేవారు ?
   (1) ఆలోచించేవారు (2) సంస్కృత కావ్యాలు చదివేవారు
   (3) నిద్రపోయేవారు (4) T.V. చూసేవారు

క్రింది లేఖను చదివి, అడిగిన ప్రశ్నలకు సరియైన జవాబులు గుర్తించండి.

రామపురం,
10-11-17

ప్రియమైన మిత్రుడు తేజకు,

నీ మిత్రుడు వ్రాయునది. ఇక్కడ మన స్నేహితులందరు బాగున్నారు. నీవు ఎలా చదువుతున్నావు ?

మొన్న మా పాఠశాలలో స్వచ్ఛ విద్యాలయ పక్షోత్సవాలు జరిగాయి. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన ప్రధాన కర్తవ్యమని మా ప్రాధానోపాధ్యాయులు చెప్పారు. ఆ సందర్భముగా మాకు వ్యాస రచన, వక్తృత్వం వంటి పోటీలు పెట్టారు. వ్యాస రచనలో నాకు ప్రథమ బహుమతి లభించింది. అలాగే తరగతి గదులను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినందుకు మా తరగతికి కూడా ప్రథమ బహుమతి లభించింది. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, నైతికత అనేవి పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు పెంపొందించు కోవాలని ముఖ్య అతిథి సందేశమిచ్చారు. ఈ కార్యక్రమం చేపట్టినప్పటి ముందుకంటే ఇప్పుడు మా పాఠశాల అందరికీ ఆదర్శంగా ఉంటుందని, స్వచ్ఛ విద్యాలయంగా మంచి పేరు నిలుబెట్టుకుంటుందని మా ఆశ.

మీ పాఠశాల విశేషాలతో జవాబు రాయగలవు.

ఇట్లు
నీ మిత్రుడు
రాము

బి.తేజ,
9వ తరగతి
జి.ఘా. పాఠశాల,
అమరావతి,
గుంటూరు జిల్లా

6. పై లేఖలోని ప్రధాన విషయం ఏది ?
   (1) వక్తృత్వం
   (2) నైతికత
   (3) వ్యాస రచన
   (4) స్వచ్ఛత

7. పాఠశాలను ఎలా ఉంచుకోవాలి ?
   (1) పరిశుభ్రంగా
   (2) తెలివికి నిలయంగా
   (3) కాంతివంతంగా
   (4) సౌకర్యవంతంగా

8. రాము ఎవరు ?
   (1) స్నేహితుడు
   (2) మంచివాడు
   (3) విద్యార్థి
   (4) స్వచ్ఛ భారత్ కార్యకర్త

9. 'తేజ' ఏ పాఠశాలలో చదువుచున్నాడు ?
   (1) 9వ తరగతిలో
   (2) జి.ఘా. పాఠశాలలో
   (3) అమరావతిలో
   (4) గుంటూరు జిల్లాలో

క్రింది కరపత్రం చదవండి. ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

**కరపత్రం – స్వచ్ఛతేవ జయతే**

బహిరంగ మలమూత్ర విసర్జన నేరంగా భావించండి.
గ్రామ ప్రజలందరికీ విన్నపం ....

ప్రభుత్వం ప్రజలకోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుంది. అంతేకాక విద్య, వైద్యం, ఆరోగ్యం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయిలు ఖర్చు పెడుతున్నాయి. కానీ మన నిర్లక్ష్యం వలన, నిరాదరణ వలన కొన్ని పథకాలు ఫలవంతం కావడం లేదు. ముఖ్యంగా ఇప్పటికీ అనేక గ్రామాలలో ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జన అలవాటు మానుకోలేదు. ప్రభుత్వం ఎన్ని ప్రకటనలు చేసినా, దీనివలన మన గ్రామాలు, పరిసరాలు కలుషితమై అనేక రోగాలు ప్రజలకు వస్తున్నా కొంతమంది ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. అలాంటి వారికోసం ప్రభుత్వం పాఠశాల విద్యార్థుల ద్వారా ఒక సర్వే చేయిస్తున్నది. ఎవరైతే మరుగుదొడ్డి సౌకర్యం లేనివారు మన గ్రామంలో ఉన్నారో వారివద్దకు మన పాఠశాల విద్యార్థులు వస్తారు. మీరు తప్పక మీ వివరాలు వారికి ఇవ్వండి. ప్రభుత్వం మరుగుదొడ్లు లేనివారిని గుర్తించి, కొంత ఆర్థిక సహాయం చేసి, మీకు మరుగుదొడ్డి నిర్మించుకోవడానికి తోడ్పడుతుంది. బహిరంగ మలమూత్ర విసర్జన అవమానంగా, నేరంగా భావించండి. మన గ్రామం ఆదర్శ గ్రామంగా నిలవడానికి అందరు సహకరించండి. చక్కని వాతావరణంలో, ఆరోగ్యంగా, అనందంగా జీవిద్దాం. గౌరవంగా మెలగుదాం !

జై స్వచ్ఛభారత్ !
సర్పంచ్ మరియు వార్డు మెంబర్లు నందనవనం గ్రామం

10. ఈ కరపత్రం తయారు చేసినవారెవరు ?
(1) గ్రామ పంచాయితీ (2) ప్రజలు (3) కేంద్ర ప్రభుత్వం (4) రాష్ట్ర ప్రభుత్వం

11. సంక్షేమ పథకాలుఎవరికి అవసరం ?
(1) ఉద్యోగులకు (2) ధనవంతులకు (3) పేదవారికి (4) ప్రజలందరికీ

12. బహిరంగ మలమూత్ర విసర్జన వలన నష్టపోయేది ఏది ?
(1) కలుషితం (2) ఆరోగ్యం (3) విద్య (4) వైద్యం

క్రింది ప్రకటనను గమనించండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.

శ్రీ మహావిష్ణువు త్రేతాయుగావతారం మూర్తీభవించిన
ధర్మస్వరూపం నెలకొన్న ఆలయం.
శ్రీ కాలారాయ్ మందిరం
నాసిక్, మహారాష్ట్ర
ఈ రోజు 4 - 30 గం.లకు
ఈటీవీ - ఆంధ్రప్రదేశ్ తీర్థయాత్రలో .....

13. పై ప్రకటనలోని ఆలయం పేరేమిటి ?
(1) శ్రీ కాలారాయ్ మందిరం (2) మూర్తి
(3) మహావిష్ణువు ఆలయం (4) ధర్మస్వరూపం

14. పై ప్రకటనను ఎవరిచ్చారు ?
(1) మహారాష్ట్ర ప్రభుత్వం (2) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
(3) ఈటీవీ (4) కాలారాయ్ మందిరం

15. పై ప్రకటన ప్రకారం ఏ ప్రోగ్రాం చూడాలి ?
(1) కాలారాయ్ మందిరం (2) 4-30 గం.లకు
(3) ఈటీవీ (4) తీర్థయాత్ర

16. మీ సభా కార్యక్రమము నంతయుఁ జెడఁ గొట్టితిని.
(ఆధునిక వచన వాక్యాన్ని గుర్తించండి)
(1) మీ సభా కార్యక్రమంబునంతయూ జెడగొట్టితిని.
(2) మీ సభాకార్యక్రమం అంతా చెడకొట్టాను.
(3) మీ సభా కార్యక్రమము నంతయునే జెడగొట్టితిని.
(4) మీ సభ, కార్యక్రమం, అంతా చెడగొట్టియుంటిని.

17. శివుడు తాండవమును చేసెను. (కర్మణి వాక్యం గుర్తించండి)
(1) తాండవమును శివుని చేయబడెను.
(2) చేయబడెను శివుడు తాండవం.
(3) తాండవం శివుడు చేసెను.
(4) తాండవము శివునిచేత ఛేయబడెను.

18. తాను భగవంతుడిని చూశానని రామకృష్ణ పరమహంస అన్నాడు. (ప్రత్యక్ష కథనం గుర్తించండి)
(1) "నాకు భగవంతుడు కనిపించాడు" అని రామకృష్ణ పరమహంస అన్నాడు.
(2) "నేను భగవంతుడి వైపు చూశాను" అని రామకృష్ణ పరమహంస అన్నాడు.
(3) "నేను భగవంతుడిని చూశాను" అని రామకృష్ణ పరమహంస అన్నాడు.
(4) "తాను భగవంతుడిని చూశాడు" అని రామకృష్ణ పరమహంస అన్నాడు.

19. రోడ్డుమీద ఉన్న కాగితం తీసి, చెత్త కుండీలో వేసింది. (వ్యతిరేకార్థక వాక్యాన్ని గుర్తించండి)
(1) రోడ్డు మీద లేని కాగితం తీసి చెత్త కుండీలో వేసింది.
(2) రోడ్డు మీద కాగితం లేదు చెత్త కుండీలో వేయలేదు.
(3) రోడ్డు మీద ఉన్న పుస్తకం తీసి చెత్త కుండీలో వేయలేదు.
(4) రోడ్డు మీద ఉన్న కాగితం తీసి చెత్త కుండీలో వేయలేదు.

20. నీ పేరేమిటి ? (ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించండి)
(1) ప్రశ్నార్థకం (2) సందేహార్థకం (3) సామర్థ్యార్థకం (4) ఆశ్చర్యార్థకం

21. క్రింది వానిలో సరైన నిషేధార్థక వాక్యాన్ని గుర్తించండి.
(1) మాట్లాడుకోవచ్చు
(2) మాట్లాడవద్దు
(3) దయచేసి మాట్లాడండి
(4) మాట్లాడగలరు

22. రమ అన్నం తిని పాఠశాలకు వెళ్ళింది. (వాక్య రకమును గుర్తించండి)
(1) సంక్లిష్ట (2) సామర్థ్యార్థకం (3) సంశ్లిష్టం (4) సంయుక్తం

23. మాధురికి సంగీత సాహిత్యాలలో ప్రవేశముంది. (వాక్య రకమును గుర్తించండి)
(1) విధ్యర్థకం (2) ప్రార్థనార్థకం (3) సంయుక్తం (4) సంక్లిష్టం

24. అరణ్యరోదన (ఈ జాతీయం ఉపయోగించే సరైన సందర్భం గుర్తించండి)
(1) ఇంట్లో వాళ్లు పట్టించుకోని బాధ
(2) ఎవ్వరూ పట్టించుకోని బాధ
(3) అందరూ పట్టించుకొనే బాధ
(4) ఒకరు మాత్రమే పట్టించుకోని బాధ

25. జ్ఞాన తృష్ణ (సరియైన సొంత వాక్యాన్ని గుర్తించండి)
(1) జంతువులకు జ్ఞాన తృష్ణ ఎక్కువ
(2) చేపలకు జ్ఞాన తృష్ణ ఎక్కువ
(3) పక్షులకు జ్ఞాన తృష్ణ ఎక్కువ
(4) మానవులకు జ్ఞాన తృష్ణ ఎక్కువ

26. (అ) ఏడేండ్ల వయస్సు వచ్చేటప్పటికి నరేంద్రుడు మెట్రోపాలిటన్ ఇనిస్టిట్యూట్‌లో చేరాడు.
(ఆ) మొదట్లో కొన్ని రోజులు పాఠశాలకు వెళ్ళలేదు.
(ఇ) ఆరేండ్ల వయస్సులో నరేంద్రుడు విద్యాభ్యాసం మొదలు పెట్టాడు.
(ఈ) అనతి కాలంలోనే నరేంద్రుడు మెట్రోపాలిటన్ ఇనిస్టిట్యూట్ లోని బాలురకు నాయకుడయ్యాడు.
(సరియైన వరుసక్రమాన్ని గుర్తించండి.)
(1) (ఇ), (ఆ), (అ), (ఈ)
(2) (ఈ), (ఇ), (ఆ), (అ)
(3) (అ), (ఆ), (ఇ), (ఈ)
(4) (ఆ), (అ), (ఇ), (ఈ)

27. (అ) ఈ పిల్లకు తొందరగా పెళ్లి చేసి పంపించాలి అంది అమ్మ.
(ఆ) మా అత్తగారింట్లో నేనెప్పుడూ పరాయిదానిగా అనుకోలేదు.
(ఇ) నాన్నకూడా పెళ్ళి ప్రయత్నాలు మొదలు పెట్టాడు.
(ఈ) అదిగో అప్పుడే మా ఆయనొచ్చాడు.
(సరియైన వరుసక్రమాన్ని గుర్తించండి.)
(1) (ఇ), (ఆ), (అ), (ఈ)
(2) (ఇ), (ఈ), (అ), (ఆ)
(3) (అ), (ఆ), (ఇ), (ఈ)
(4) (అ), (ఇ), (ఆ), (ఈ)

28. (అ) గుండెపోటు వలన 1967 సెప్టెంబరు 14 న కన్నుమూశారు.
(ఆ) రెండు రాష్ట్రాలకు గవర్నరుగా పనిచేశారు.
(ఇ) ఇన్ని సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేశారు.
(ఈ) పూనాలోని ఫెర్గుసన్ కాలేజీ నుండి పర్షియన్ భాష ఐచ్ఛిక విషయంగా తీసుకొని పట్టభద్రులయ్యారు.
(సరియైన వరుసక్రమాన్ని గుర్తించండి.)
(1) (ఇ), (ఈ), (అ), (ఆ)
(2) (ఈ), (ఇ), (ఆ), (అ)
(3) (అ), (ఇ), (ఆ), (ఈ)
(4) (ఇ), (అ), (ఆ), (ఈ)

29. (అ) వివేకానందస్వామి 1890 లో మళ్ళీ యాత్రలకు బయల్దేరారు.
(ఆ) కాశీలో ఒక సంఘటన జరిగింది.
(ఇ) వివేకానందస్వామి 1888 లో కాశీకి ప్రయాణమయ్యారు.
(ఈ) 1884వ సంవత్సరం మొదట్లో నరేంద్రుని తండ్రి మరణించాడు.
(సరియైన వరుసక్రమాన్ని గుర్తించండి.)
(1) (ఆ), (అ), (ఈ), (ఇ)
(2) (ఇ), (ఈ), (అ), (ఆ)
(3) (ఈ), (ఇ), (ఆ), (అ)
(4) (అ), (ఆ), (ఇ), (ఈ)

**క్రింది అపరిచిత పద్యాన్ని చదవండి. సరైన జవాబును గుర్తించండి.**

తగిలినంత మేర దహియించు కొనిపోవు
చెడ్డవాని చెలిమి చిచ్చు వోలె
మంచి వాని మైత్రి మలయమారుతి వీచి
లలిత సుగుణజాల తెలుగుబాల

30. చెడ్డవాని చెలిమిని దేనితో పోల్చారు ?
(1) నిప్పుతో (2) ఆకాశంతో (3) నీరుతో (4) గాలితో

31. పై పద్యంలో చల్లని స్వభావం కలది ఏది ?
(1) చెలిమి (2) తెలుగు (3) చిచ్చు (4) మలయమారుతం

32. పై పద్యంలోని వ్యతిరేక పదాలేవి ?
(1) వీచి, బాల (2) చెడ్డ, మంచి (3) చిచ్చు, మారుతం (4) చెలిమి, మైత్రి

33. పై పద్యం ఆధారంగా మనం దేనిని కోరుకోవాలి ?
(1) మలయమారుతం (2) చెడ్డవాని చెలిమి (3) మంచివాని మైత్రి (4) చిచ్చు

**క్రింది అపరిచిత గద్యం చదవండి. సరియైన జవాబులను గుర్తించండి.**

మంచి మాటకు ఖర్చులేదు. విలువ అధికం. ఎవరికైన కష్టం వచ్చినా, బాధ కలిగినా అతని ఎడల సానుభూతి చూపాలి. వెళ్ళి పలకరించాలి. ధైర్యం చెప్పాలి. మంచి మాట మాట్లాడాలి. అలా మంచి మాట చెబితే దానికి డబ్బు ఖర్చులేదు. పైగా దాని విలువ అధికం. బాధలో ఉన్న వ్యక్తి ఇతని మాటలవలన ఉత్సాహం పొందుతాడు. నిరాశను వదలివేస్తాడు. ఇతనిని తన ఆప్తమిత్రునిగా పరిగణిస్తాడు. అందుచేత మంచి మాటకు ఖర్చులేకపోగా దాని విలువ చాలా ఎక్కువ. మంచిగా మాట్లాడండి. విలువ పెంచుకోండి.

34. పై పేరాననుసరించి చాలా విలువైనది ఏది ?
(1) మంచిమాట (2) కష్టం (3) డబ్బు (4) బంగారం

35. ఎక్కువ మంది ఆప్తమిత్రులెవరికి ఉంటారు ?
(1) తెలివైనవారికి
(2) ధైర్యం ఉన్నవారికి
(3) కష్టాలలో ఉన్నవారికి
(4) మంచి మాటలు మాట్లాడేవారికి

36. మంచి మాటలు వినడంవలన పోయేదేది ?
(1) విలువ (2) నిరాశ (3) కష్టం (4) ధైర్యం

37. ఎవరిపట్ల సానుభూతి చూపాలి ?
(1) స్నేహితుల పట్ల
(2) ఆప్తమిత్రుల పట్ల
(3) కష్టం వచ్చిన వారిపట్ల
(4) కష్టం పట్ల

**క్రింది లేఖను చదవండి. ఉపవాచకంలోని మీ పాఠం ఆధారంగా ఇచ్చిన ప్రశ్నలకు జవాబులను గుర్తించండి.**

షికాగో,
11-9-1893

శాస్త్రి గారికి,
ధర్మారావు వ్రాయు లేఖ

ఈ రోజు వివేకానందస్వామి వారి ఉపన్యాసం విన్నాను. భారతీయ ధర్మం అన్ని మతాల్ని అంగీకరిస్తుంది. గౌరవిస్తుంది. అన్ని మతాలు సత్యాలే. అన్నీ భగవంతుని చేరుకోవడానికి మార్గాలే. అని స్వామీజీ చెప్పారు. తన తోబుట్టువులుగా భావించి, సభను ఆయన సంబోధించిన తీరు ఆకట్టుకొంది.

ఇట్లు
ధర్మారావు వ్రాలు

**జవాబు గుర్తించండి.**

38. వివేకానందుడు ఏ నగరంలో ఉపన్యసించాడు ?
(1) షికాగో (2) ఆస్ట్రేలియా (3) అమెరికా (4) కొలంబస్ హాల్

39. సభకు వచ్చిన వారిని వివేకానందుడు ఏమని సంబోధించి ఉంటాడు ?
(1) ఆత్మీయులారా !
(2) పవిత్రులారా !
(3) స్నేహితులారా !
(4) సోదర సోదరీమణులారా !

40. వివేకానందుడు ఏ దేశపు ప్రతినిధిగా పాల్గొన్నాడు ?
(1) రాజస్థాన్ (2) భారతదేశం (3) అమెరికా (4) కలకత్తా